క్లుప్తంగా

విద్యుత్ చార్జీలు రూ.85 లక్షలు వసూలు

చిత్తూరు కార్పొరేషన్: ఉమ్మడి జిల్లాలో సోమవారం ప్రభుత్వ సెలవు రోజు అయిన ప్పటికీ విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలను అందుబాటులో ఉంచారు. మొత్తం 12,634 సర్వీసుదారులు బిల్లులు కట్టగా రూ.85 లక్షలు వసూలైందని ట్రాన్స్‌కో ఎస్‌ఈ కృష్ణా రెడ్డి తెలిపారు.

సిద్ధేశ్వరాలయంలో పౌర్ణమి పూజలు


విశేషాలంకారంలో సిద్దేశ్వరస్వామి

బంగారుపాళెం: మండలంలోని చీకూరుపల్లె సిద్దేశ్వరకొండపై వెలసిన శ్రీపార్వతి సమేత సిద్దేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఘనంగా పౌర్ణమి పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అభిషేక పూజా కార్య క్రమాలను చేపట్టారు. అనంతరం స్వామివా రిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. పరిసర గ్రామాలకు నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకు న్నారు. పౌర్ణమి సందర్భంగా ఆదివారం రాత్రి శివకోటి, రామకోటి భజన కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

రావణుడిపై కరకంతేశ్వరుడు


రావణేశ్వర వాహనంపై ఊరేగుతున్న కామాక్షి, కరకంతేశ్వరులు

నగరి: పట్టణ పరిధిలోని కామాక్షీ సమేత కర కంతేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న పంగుణో త్తర కల్యాణోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం కామాక్షి సమేత కరకంతేశ్వర స్వామిని రావణేశ్వర వాహనంపై ఊరేగిం చారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేక, అర్చనలు నిర్వహించారు. ప్రత్యేక అలంకర ణలో ఊరేగింపుగా వచ్చిన స్వామివారికి భక్తులు కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చి దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త సుబ్రమణ్యం ఏర్పాట్లను పర్యవేక్షిం చారు. ఈ సేవలకు శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం వారు ఉభయదారులుగా వ్యవ హరించారు. అనంతరం ధ్వజ అవరోహణ కార్యక్రమం నిర్వహించగా బ్రహ్మోత్సవాలు ముగింపునకు చేరుకున్నాయి.

సంక్షేమ ప్రదాతను మళ్లీ గెలిపించుకుందాం

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి



చిత్తూరు: సమావేశంలో మాట్లాడుతున్న విజయానందరెడ్డి


బంగారుపాళెం: మిట్టపల్లెలో కరపత్రాన్ని అందిస్తున్న డాక్టర్ సునీల్‌కుమార్, రెడ్డెప్ప

చిత్తూరు కార్పొరేషన్: పేదలకు మెరుగైన విద్య, వైద్యం అందిస్తున్న సంక్షేమ ప్రదాతను మళ్లీ గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి పిలుపుని చ్చారు. మున్సిపల్ బస్టాండ్ ఆవరణలో కూరగా యల మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం లో ఆయన మాట్లాడారు. ''వీధి వ్యాపారులు, కూరగాయలు అమ్మే రైతులు, ప్రైవేటు బస్సులు పార్కింగ్ చేసే యజమానులు చెల్లించే రుసుంలు పేరుతో గత పాలకులు రూ.15 కోట్లకు పైగా దోచుకున్నారు. వ్యాపారులను వేధించారు.. కానీ వైఎస్సార్‌సీపీ అధికారంలో వచ్చాక వీటిన్నింటికీ కలిపి నాలుగేళ్లుగా రూ.3.67 కోట్లు చెల్లించి గేటును ఉచితంగా చేశాం.'' అని చెప్పారు. కష్ట పడి పనిచేసే మార్కెట్ వ్యాపారులు ఐక్యంగా ఉం డాలన్నారు. గేటు పేరిట చేస్తున్న అరాచకాలు చూడలేక సమస్యను రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి తెలియజేస్తే, ఆయన వెంటనే కలెక్టర్, కమిష నర్‌తో మాట్లాడి గేటు చెల్లింపునకు అవకాశం ఇచ్చారని గుర్తు చేశారు. చిరువ్యాపారి దగ్గర నుం చే రోజు రూ.100 వసూలు చేసేవారని ఆ లెక్కన నాలుగేళ్లకు లక్షకు పైగా మిగిలిందన్నారు. అదే గత పాలకులు అయి ఉంటే రూ.15 కోట్లు దోచేసే వారన్నారు. వ్యాపారులు అడగకపోయినా విజ యానందరెడ్డి గేటు రుసుము ఉచితం చేశారని మేయర్ అముద, చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, గుడిపాల ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. అందరూ కలసిక ట్టుగా పార్టీని గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. చివరిగా వ్యాపారులు సన్మానించారు. కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు చైర్మన్ రాంగణేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

జనరంజక పాలన

రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందజేసి జనరంజక పాలన సాగుతోం దని వైఎస్సార్‌సీపీ చిత్తూరు అభ్యర్థి విజయానంద రెడ్డి తెలిపారు. మాపాక్షిలో సోమవారం నిర్వహిం చిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్‌కు ఓటువేయాలని అభ్యర్థించారు. విద్య, ఆరోగ్య రంగాల్లో మార్పు తీసుకొచ్చార న్నారు. ఎన్నికల సమయంలో వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పే ప్రతిపక్ష నాయకులను నమ్మ వద్దన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఎల్లవేళలా అం దుబాటులో ఉంటూ తోడ్పాటు అందించే వారిని ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డి, కార్పొరే టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బడుగుల బాగు కోసం మళ్లీ జగనన్నే రావాలి

బంగారుపాళెం: రాష్ట్రంలో బడుగులు, బలహీన వర్గాలు బాగుపడాలంటే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎంగా గెలిపించుకోవాలని చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి రెడ్డెప్ప, పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. మండలంలోని సంక్రాంతిపల్లె పంచాయతీ పరిధిలోని వడ్డివానిచెరువు, మిట్టపల్లె, బేరిపల్లె గ్రామాల్లో సోమవారం నాయకులతో కలసి వారు ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. సంక్షేమ పాలన కోసం మళ్లీ జగనన్నకు అండగా నిలవాలని కోరారు. వారు మాట్లాడుతూ, 2019లో అధికారం చేపట్టిన ప్పటి నుంచి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగించారన్నారు. ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు 99 శాతం న్యాయం చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని పేర్కొన్నారు. నవరత్నాల పథకాల ద్వారా కులా లకు, మతాలకు, రాజకీయాలకు తావులేకుండా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూ ర్చారని చెప్పారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌లను ఏర్పాటు చేసి గ్రామాల ముంగిటకే సౌకర్యాలను తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఆర్బీకే వ్యవస్థ, గ్రామ సచివాలయ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గా లతో పాటుగా అగ్రవర్ణాల పేదలు బాగు పడాలన్నా మళ్లీ జగనన్నను సీఎంగా గెలిపించుకో వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. నాడు–నేడు పథకం ద్వారా విద్యా వ్యవస్థ రూపురేఖలను మార్చి, గ్రామీణ ప్రాంత పేద విద్యార్థుల చదువు లకు అండగా నిలిచారని తెలిపారు. గ్రామాల ముంగిటకు కార్పొరేట్ వైద్యసేవలను తీసుకు వచ్చి పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. వృద్ధులు, వికలాంగులు, వితంతు మహిళలకు తెల్లవారక ముందే తలుపు తట్టి పిం ఛను అందిస్తున్నారని కొనియాడారు. ఇంత మంచి చేసిన జగనన్నను ప్రజలు దీవించి మళ్లీ ముఖ్య మంత్రిని చేయాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

టీడీపీ పాలనలో మోసపోయిన ప్రజలు

టీడీపీ పాలనలో ప్రజలు అన్ని విధాలా మోసపోయారని రెడ్డెప్ప, సునీల్‌కుమార్ అన్నారు. 2014లో బాబు హామీలను నమ్మి పట్టం కట్టిన ప్రజలను టీడీపీ నట్టేట ముంచేసిందని గుర్తుచే శారు. అధికారం చేపట్టిన చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన 600 హామీల్లో ఒక్కటైనా నెరవేర్చారా అని ప్రశ్నించారు. యువత, మహిళలు, రైతులు ఇలా అన్నివర్గాల వారికి అన్యాయం చేశారన్నారు. 2024 ఎన్నికల్లో మళ్లీ ప్రజలను మోసగించడానికి 'బాబు సూపర్ సిక్స్' పథకాలతో వస్తున్నాడని ప్రజలు మోసపోవద్దని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మొగిలీశ్వర్, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేం ద్ర, ఎస్సీ, బీసీ సెల్ అధ్యక్షుడు నాగరాజ, దొరస్వామి, కన్నయ్య, పద్మనాభం, లక్ష్మయ్య, నాగరాజయాదవ్, చంద్రారెడ్డి, మొగిలిరెడ్డి, కమ లాపతి, భానుప్రకాష్, మండల యూత్ అధ్యక్షుడు జగదీష్, మణిరాజ్ పాల్గొన్నారు.

సేవకులను శత్రువులుగా చిత్రీకరిస్తున్నారు

చిత్తూరు కార్పొరేషన్: ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్న వలంటీర్లను సంఘ విద్రోహ శక్తులుగా చిత్రీకరిస్తుండడం బాధాకరమని వైఎ స్సార్‌సీపీ చిత్తూరు అభ్యర్థి విజయానందరెడ్డి తెలిపారు. ఆయన సోమవారం మాట్లాడుతూ శ్రీకాళహస్తి టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి వలంటీర్లను టెర్రరిస్టు, స్లీపర్‌సెల్స్‌తో పోల్చ డాన్ని ఖండించారు. జన్మభూమి కమిటీ పేరిట టీడీపీ కార్యకర్తలు దోచుకున్నారని విమర్శిం చారు. ప్రతి పనికి కమిటీకి లంచం ఇవ్వనిదే పని జరిగేది కాదని గుర్తుచేశారు. ఇంటింటికీ వెళ్లి సేవ చేస్తున్న వారిని టీడీపీ నాయకులు టార్గెట్ చేయడం సరికాదన్నారు. వైఎస్సార్ సీపీ క్షేత్రస్థా



యిలో బలంగా ఉందని ప్రతిపక్షం లాగా కూట ములు ఏర్పాటు చేసుకొని భయపడడం లేద న్నారు. ఎన్నికల్లో ప్రజలే మీకు బుద్ధి చెబుతారని వివరించారు.

ఎన్నికల్లో గొడవలకు దూరంగా ఉండండి


మాట్లాడుతున్న డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి

గుడిపాల: ఎన్నికల్లో ఎవరూ గొడవలకు వెళ్లకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియో గించుకోవాలని డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి సూచిం చారు. మండలంలోని 189 కొత్తపల్లెలో సోమవారం ఎన్నికలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఐదేళ్లకోసారి మాత్రమే ఎన్నికలు వస్తాయని వీటివల్ల గ్రామాల్లో ఎవరూ గొడవలకు వెళ్లకూడదన్నారు. ఓటు అన్నది వారిష్ట ప్రకారం వేయాల్సి ఉంటుందన్నారు. దీని వల్ల గ్రామాల్లో వర్గాలుగా ఏర్పడి గొడవలకు దిగ కూడదని చెప్పారు. ఒక్కరోజు మాత్రమే ఎన్నికలు ఉంటాయని తరువాత అందరూ ఒక్కటే అన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఆలోచించి ప్రశాంతంగా ఓటు వేసుకోవాలని వారికి సూచించారు. వేసవి కాలం రానుండడంతో దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆయనతో పాటు సీఐ రవిశంకర్ రెడ్డి, ఎస్‌ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బంగారుపాళెంలో హోలీ సంబరాలు


రంగులు చల్లుకుంటున్న చిన్నారులు


తగ్గువారిపల్లెలో..

బంగారుపాళెం: మండల కేంద్రంతోపాటు, తగ్గువా రిపల్లె గ్రామాల్లో సోమవారం హోలీ పండుగను యువకులు ఉత్సాహంగా జరుపుకున్నారు. మండ లంలో సిక్స్‌లేన్ హైవే పనుల కోసం వచ్చిన ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్‌కు చెందిన పలువురు యువకులు రంగులు చల్లుకుని హోలీ జరుపుకున్నారు. జీవితం రంగులమయంగా సుఖసంతోషాలతో గడవాలని హోలీ పండుగ జరుపుకుంటారని పలువురు మార్వాడీలు తెలిపారు.

రావణబ్రహ్మ అలంకారంలో అగస్తీశ్వరుడు


రావణ బ్రహ్మ అలంకారంలో అగస్తీశ్వరుడు

చిత్తూరు రూరల్: పంగుణి బ్రహ్మోత్సవాలను పుర స్కరించుకుని చిత్తూరు నగరం ఈశ్వరగుడివీధిలోని శ్రీ అగస్తీశ్వరస్వామి ఆలయంలో సోమవారం నాయకర్స్ ఆధ్వర్యంలో రావణ బ్రహ్మ అలంకారం లో స్వామి వారు కనువిందు చేశారు. బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఉదయం మూలస్థానంలోని స్వామివారికి అభిషేకం జరిపించారు. విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం ఉత్సవ మూర్తిని రావణ బ్రహ్మగా అలంకరించి ఊరేగించారు. భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొన్నారు.

మైండ్ బ్లోయింగ్ బ్రెదరూ!



నేను అట్టాంటి..ఇట్టాంటి వాణ్ని కాను మేస్త్రీ హామీలకు మైండ్ బ్లోయింగ్ బ్రెదరు అంటిరీ..!

అనే లెవెల్లో అమరన్న 'ఆత్మీయ' గీతం బెంగ ళూరులో పాడేకాడికి పలమనేరులో రీసౌండ్ వచ్చింది. మొన్నటికి మొన్న అమరన్న బెంగళూ రుకు పొయ్‌నాడంట! ప్రైవాంసాంధ్రులతో మీటింగ్ పెట్నాడంట. ఏంబా..ఈసారి 'పలమ నేరు సైకిల్'ఓవరాయిలింగ్ చేయాల..రంగులే యాల..జోరుగా పోయేదానికి గాలి కొట్టాల.. అని వాళ్లకు బాగా గాలికొట్నాడంట. సరే! ఎల చ్చన్ టయిం కదా.. ఎదురైన పెతీ వోడికీ గాలి కొట్టడం కామన్..ఉబ్బేవాళ్లు ఉబ్బుతారు..దొబ్బే వాళ్లు దొబ్బుతారు. ఇక్కడ అమరన్న ఇచ్చిన హామీకి ఉబ్బాలా? దొబ్బాలో అర్థం కాక ప్రైవా సాంధ్రులు క్వశ్చన్ మార్క్ ఫేసులు పెట్నారంట. ఏందిరా సామీ ఈ కత అంటే.. ఈడ పలమనే రులో సరస్వతీ కేవ్స్, చర్చి, పద్మశ్రీ సరికిల్లులో కర్నాటక ఆర్టీసీ వోళ్లు యాడబడితే బస్సులాపి ఎక్కించుకుంటాంటే ప్యాసింజర్లకు ఉస్సూబుస్సూ అని రన్నింగ్ రేసు మాదిరి పరి గెత్తా ఎక్కాల్సి వస్తాందంట. పిక్కబలమున్నోడు బస్సును అందుకుంటాడు..లేనోడు బస్సు గతి ఇంతే అని తత్వం అందుకుంటున్నాడని అమ రన్న చెవిన పడిందంట! అంతే..ఈతూరి చెం ద్రన్న ఇచ్చిన హామీల కంటే లోకల్‌గా డిపరెంటు హామీ ఇస్తే 'సూపర్' అని డిసైడైనాడు. అధికారం లోకి వస్తే ఒకేచోట ఈడ కర్నాటక బస్సులాపిస్తా అని మైకులో గా..ట్టిగా చెప్పేకాడికి ఆడ టాక్ ఆఫ్ ద మీటింగ్ అయ్యిందంట! అమరన్న మీటిం గ్‌కు పిలిచిన ప్రైవాసులంతా సౌండ్ పార్టీలు..కా ర్లున్నోళ్లేనంట! వాళ్లు కార్లలో యాడికిబోవాలన్నా పోయేవాళ్లేగానీ బస్సులెక్కే టైపు కాదు కదా..అని కొందరు కిసుక్కున నవ్వినారంట. ఆ చేసేదేదో ఒక పార్టీలో గెలిచి, జంప్ జిలానీ అయ్యి, 'సైకి లెక్కి' మంత్రిగా ఉన్నప్పుడు ఎందుకుచేయలేక పోతివి?..ట్రాఫిక్ పోలీసోళ్లకు చెబితే వాళ్లు చిటి కెలో చేసే పనేకదా!..ఇది చెప్పేదానికి ఇంత దూరం రావాల్నా? అనిప్రైవాసులు చెవులు కొరు కున్నారంట. అల్టిమేట్‌గా మా మైండ్ బ్లోయింగ్ బ్రెదరూ అని వాళ్లంతా ఎవరి కార్లలో వాళ్లు ఇళ్లకు పోయినారంట.

-పలమనేరు

తాళంబేడుకు అభివృద్ధి శోభ



తాళంబేడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల


తాళంబేడు గ్రామం నుంచి కాలనీకి వెళ్లే సిమెంట్ రోడ్డు

చిత్తూరు రూరల్: ఈ ప్రభుత్వంలో చిత్తూరు మం డలంలోని తాళంబేడుకు అభివృద్ధి తోరణం కట్టిం ది. రోడ్లకు కొత్త శోభను తెచ్చింది. ఏళ్ల తరబడి తాళంబేడు వంకతో ఇబ్బంది పడు తున్న జనానికి కొత్త మార్గం చూపించింది. వంక వద్ద కల్వర్టు నిర్మాణంతో పాటు కోట్లాది రూపాయల వ్యయం తో 3 కి.మీ. మేర సిమెంట్ రోడ్డు నిర్మాణం చేప ట్టింది. అలాగే టి.వేపనపల్లి నుంచి కృష్ణాపురం వెళ్లే రోడ్డు మార్గాన్ని, మరికొన్ని రోడ్లను అభివృద్ధి చేసింది. నాడు–నేడుతో రెండు ప్రాథమిక పాఠ శాలలు, ఒక జెడ్పీ ఉన్నత పాఠశాలలకు కొత్త రూపం తెచ్చింది. సచివాలయం, రైతు భరోసా, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల వ్యవస్థను రూపొందించింది. దీంతో పంచాయతీలో జనం వైఎస్సార్‌సీపీ ప్రభు త్వంలో జరిగిన అభివృద్ధిపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గవర్నమెంట్ బడి బాగుంది



ముందు గవర్నమెంట్ స్కూల్ అంటే అధ్వానంగా ఉండేది. ఇప్పుడు బాగుండాది. ముందు స్కూల్‌లో బాత్‌రూంలు, తాగేదానికి నీళ్లు ఉండేది కాదు. ఇప్పుడు అన్నీ ఉం డాయి. పిల్లలు కూర్చోవడానికి టేబుల్స్ కూడా వేసినారు. స్కూల్లో ఇప్పుడు రోజుకో భోజనం పెడతా ఉండారు. ఆ భోజనం కూడా బాగుండాది. మా పిల్లలను చదివించు కోవడానికి దుడ్డు ఇస్తుండారు. బట్టలు, పుస్తకాలు గవర్నమెంటే ఇస్తా ఉండాది.

– దేవప్రియ, తాళంబేడు, చిత్తూరు మండలం

వంక దాటేస్తుండారు



మా పిల్లలు వంక దాటే తాళంబేడులోని జెడ్పీ పాఠశాలకు వెళ్లాలి. గతంలో స్కూల్‌కు వెళ్లాలంటే ఈ రోడ్డులో ఇబ్బంది పడేవారు. వంకొస్తే..బడికి సెలవులు ఇచ్చేసేవారు. నీళ్లు తగ్గే వరకు బడి ఉండేది కాదు. ఈ గవర్నమెంట్‌లో రోడ్డు, కల్వర్టులు కట్టాకా, వంక దాటేస్తుంటారు. అప్పుడు వర్షాలొస్తే, వంక వస్తే ఎలా అని భయపడేవాళ్లం. ఏ ప్రభుత్వం చేయలేనిది.. ఈ ప్రభుత్వం చేసి చూపించింది. ఇంతకు మించి ఏం కావాలి?

–కాణిక్‌రాజ్, తాళంబేడు, చిత్తూరు మండలం

బాధతీరింది



చానా ఏండ్లుగా అడుగుతానే ఉన్నాం...ఈరోడ్డు వేయండి.. కల్వర్టు కట్టండి..అని పట్టించుకోలేదు. తాళంబేడు ఊరు నుంచి కాలనీకి రావాలన్నా.. పోవాలన్నా.. నరకం అనుభవిస్తున్నాం. ఓ బలమైన వాన పడితే వంక దాటలేం. ఈ ప్రభుత్వం పుణ్యమా అంటూ రెండేళ్లకు ముందు ఈరోడ్డు వేసినారు. కల్వర్టులు కట్టేశారు. బాధతీరింది. పేదల కోసం.. పల్లె ప్రజల కష్టాలు తీర్చే ఇలాంటి ప్రభుత్వానికి మేమందరం ఎప్పటికీ రుణపడి ఉంటాం. ఈ ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నాం.

– సుధాకర్, తాళంబేడు, చిత్తూరు మండలం

ఊళ్లోకే ఆఫీసు వచ్చుండాది



అబ్బా..ఎన్నో ఏళ్లు..ఈ రోడ్డు ఏసేకి. ఈ గవర్నమెంట్‌లో రోడ్డేసి వంక దాటిస్తున్నారు. పొలం కాడికి పోయేకి ఇప్పుడు ఇబ్బంది లేదు. ముందు చానా ఇబ్బంది పడేవాళ్లం. 22 గ్రామాలు ఈ దారిలోనే పోవాలా..రావాలా. వాళ్లకు కూడా రోడ్డు వేశాక సౌకర్యం గా ఉండాది. ఊళ్లోనే ఆఫీసు కట్టినారు. ఏ పని కావాలన్నా సిత్తూరు పోయే పనిలేకుం డా ఈ ఆఫీసుకే పోతుండాం. పింఛన్ ఇంటి కాడికే వచ్చి ఇస్తాండారు. ఇంతలా రాజన్న కొడుకు తప్ప ఇంకెవ్వరూ చేయలేరు స్వామీ..

–రుక్కమ్మ, తాళంబేడు, చిత్తూరు

అర్ధగిరి క్షేత్రంలో పౌర్ణమి వేడుకలు


అర్ధగిరిలో స్వామికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకొంటున్న భక్తసందోహం

తవణంపల్లె: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అర్ధగిరి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో సోమవారం పౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ఆలయ ఆవరణలో ఉభ యదారులచే భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం నిర్వ హించారు. అర్చకులు కలశాలను ప్రతిష్ఠించి పూజలు చేసి ఆరాధించారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్చారణతో హోమం నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వైభవంగా ప్రాకారోత్సవం

పౌర్ణమి వేడుకల్లో భాగంగా సోమవారం రాత్రి భక్తుల నడుమ స్వామి వారి ప్రాకారోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తి వీరాంజనేయస్వామికి అర్చకులు అభిషేకం, అర్చ నలు, ప్రత్యేక అలంకరణ, పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సుగంధ పుష్పాలతో అలంకరించిన పల్లకిలో కొలువుదీరిన వీరాంజనే యస్వామి ఆలయం, పుష్కరిణి చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు స్వామికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.


అర్ధగిరిలో సుదర్శన హోమం చేస్తున్న అర్చకులు

ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ సురేంద్రరెడ్డి, ఆలయ ఈఓ హనుమంతురావు వేడుకలను పర్యవేక్షిం చారు. భక్తుల కాలక్షేపం కోసం క్షేత్రంలో పలు సాం స్కృతిక కార్యక్ర మాలు ఏర్పాటు చేశారు.